## మెదక్ కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజర్షిషా

**మెదర్ అర్బన్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:**మెదక్ జిల్లా నూనత కలెక్టర్‌గా బుధవారం రాజర్షిషా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషాను సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కును అంద జేశారు. ఆర్డీవో సాయిరాం, డీపీవో సాయిబాబా, సీపీవో కాసిం, డీఎం అండ్ హెచ్‌వో చందు నాయక్, పశు సంవర్ధన శాఖ అధికారి విజయశేఖర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి కృష్ణ మూర్తి, డీఎస్‌వో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి ఆశకు మారి, డీఎస్‌డీవో విజయ లక్ష్మీ, మహిళా శిశు సంక్షేమ అధి కారి బ్రహ్మాజీ, మెప్మా పీడీ ఇందిర, బీసీ సంక్షేమ అధికారి కేశురాం, డీపీఆర్‌వో శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రాజర్షిషా

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## సంచార జాతుల పూసల కులాన్ని ఎంబీసీ జాబితాలోకి చేర్చాలి

**సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశం**

**కోహేడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** పూసల కులానికి ఫెడరేషన్ ఉందనే సాకుతో ఎంబీసీ జాబితాలోకి చేర్చకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారి జిల్లా పూసల సంఘం అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అన్నారు. కోహేడ మండల పూసల సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన బుధవారం పాల్గొని మాట్లాడారు. పూసల కులానికి మరో మారు నష్టం పొంచి ఉన్న తరుణంలో ఎంబీసీ కులాల్లోని సంచార జాతుల సామాజిక ఆర్థిక స్థితిగతులపై సర్వే ప్రారంభించక ముందే పూసల కులాన్ని ఎంబీసీ జాబితాలోకి చేర్చాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు వెనకబడిన బిసి సంచార జాతుల కులాలను ఎంబీసీ జాబితాలోకి 36 కులాలను గుర్తించి అందులో పూసల కులానికి చోటు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఎంబీసీ జాబితాలో ఉన్న కులాలను లబ్ధిదారులుగా గుర్తించడంతో పూసల కులస్తులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పూసల కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్

## దుద్దెడ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కొండపాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

విద్యార్థులకు విద్యతో పాటు పఠన అభిలాషను పెంచే విధంగా గ్రంథాలయం ఉపకరిస్తుందని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దుద్దెడ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ దత్తత పాఠశాలగా స్వీకరించి పాఠశాల గ్రంథాలయానికి తన వంతు కృషి చేస్తూ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయించారు. గ్రంథాలయాన్ని ప్రారంభించి విద్యార్థులతో పాఠ్యపుస్తకాలను పట్టణాభిలాషిని పెంచే విధంగా పుస్తక పఠనం వైపు విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల చేత పుస్తక పఠనాన్ని చేయించారు. కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ అరెపల్లి మహాదేవ్‌గౌడ్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గ య్య, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి పాల్గొన్నారు.

## మూకుమ్మడి రాజీనామా

**నిన్న ఉప సర్పంచి.. నేడు వార్డు సభ్యులు**

**జిల్లా అధికారుల స్పందించేనా ?**



చిన్నశంకరంపేటలో ఎంపీడీవో ప్రవీణ్‌కు రాజీనామ పత్రాలను అందిస్తున్న అంబాజీపేట వార్డు సభ్యులు

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

నిన్న ఉప సర్పంచి నేడు వార్డు సభ్యుల రాజీనామలతో అంబాజీపేటలో రాజకీయం రసవత్తరంగా మారింది. చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట గ్రామ సర్పంచి సాయిలుకు, వార్డు సభ్యుల మధ్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న తగాదాలు నేడు తారాస్థాయికి చేరుకుంది. బుధవారం ఆరుగురు వార్డు సభ్యులు లక్ష్మణ్, మల్లాగౌడ్, యాదగిరి, శ్యామల, ఆసీయా బేగం, రాణిలు రాజీనామ పత్రాలను స్థానిక ఎంపీడీవో ప్రవిణ్‌కు అందించారు. గత కొన్ని నెలలుగా సర్పంచి కుమారుడు ఎలాంటి అభివృద్ధి చేయనీయకుండా అడ్డు పడుతున్నాడని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను, పారిశుద్ధ కార్మికులను సైతం తన సొంత అవసరాలకు వాడుకుంటున్నాడని, వారి కుమారుని ఆగడాలతో వేగలేకపోతున్నామి వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మంగళవారం ఉప సర్పంచి మమత డీపీవో సాయిబాబుకు రాజీనామ పత్రాన్ని అందించిన విషయం తెలిసిందే.గ్రామంలో ఒక్క వార్డు సభ్యుడు మాత్రమే రాజీనామ చేయలేదని వారు తెలిపారు.

## ట్రైడెంట్ ముందు కార్మికుల ఆందోళన

**-మద్దతు పలికిన యూనియన్ అధ్యక్షులు రాములు**

**జహీరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** తమకు రావాల్సిన పిఎఫ్, ఎల్ఐసి డబ్బులను ఒకే వాయిదాలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగార కార్మికులు డిమాండ్ చేస్తూ కర్మాగారం ముందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్మికులు చేస్తున్న ఆందోళనకు ఆయా సంఘల నేతలు, రైతులు తమ వంతు మద్దతు ప్రకటించారు. కర్మాగారం ముందు కార్మికులు గత 3 రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కర్మాగారం అధికారులు కార్మికుల డిమాండ్‌లకు అనుకూలంగా స్పందించకపోవడంతో తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఖరాఖండిగా కర్మాగార బాధ్యులకు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సంవత్సర కాలంగా సుమారు 2 కోట్ల రూపాయలు బకాయి పడిందని, కేవలం 1 నెల పీఎఫ్ డబ్బులను మాత్రమే యామాజాన్యం జమ చేస్తే ఎలాగని ప్రశ్నించారు. 12 మాసాల బిఎఫ్, ఎల్ఐసి మొత్తం ఒకే వాయిదాలో చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లిస్తే గాని ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. ఒప్పందంకు అనుకూలంగా బకాయిలు చెల్లించకుండా చక్కరను కర్మాగారం నుంచి తరలించాలని కుతంత్రాలు పన్నితే అడ్డుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన శిబిరానికి చేరుకున్న కర్మాగాయ యాజమాన్య ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ బకాయిలు ఒకే మారు చెల్లించలేమని, వాయిదాల పద్ధతిలో మొత్తం చెల్లిస్తామని కార్మికులు సూచించారు.



ట్రైడెంట్ చక్కర కర్మాగారం ముందు ఆందోళన చేస్తున్న కార్మికుల దృశ్యం

# కాసులకక్కుర్తితో నకిలీ కులం సర్టిఫికెట్లు

**ఉద్యోగికి అధికారుల అండదండలు**

**మెదక్ రూరల్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:**

కాసుల కక్కుర్తితో నకిలీ కులం సర్టిఫికెట్‌ను జారీ చేసిన తహశీల్దార్.. సహకరిస్తున్న సీడీపీవో అధికారులు. విషయం బయటకు పొక్కడంతో తమకు తెలియదంటూ బుకాయిస్తున్న అధికారులు. అసలు లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు. విషయంపై కలెక్టర్ కార్యాలయంలో రెండు సార్లు ప్రజావాణిలో విజ్ఞప్తి చేయగా పట్టించుకోకుండా లబ్ధిదారులను సీడీపీవో ఆఫీస్‌కు, డీడబ్ల్యూవో ఆఫీస్‌కు కాళ్లరిగేలా తిప్పారు. బాధితుడు స్వామి తెలిపిన వివరాల ప్రకారం ఔరంగాబాద్ తండాలో గల అంగన్వాడీ కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్‌లో ఆయా పోస్టు మాంజూరైంది. ఔరంగాబాద్ తండాకు చెందిన చెప్యాల మౌనిక అంగన్వాడీ ఆయాగా పనిచేస్తుంది. ఈ వీధికే చెందిన చెప్యాల స్వరూప మరో ఇద్దరు అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడే ఒక తప్పిదం జరిగింది. నిజంగా ఎస్సీ కులస్తులకు స్వరూప, మరో ఇద్దరికి కాదని పోస్టు చెప్యాల మౌనికకు ఆయాగా అపాయింట్ చేశారు. చెప్యాల మౌనిక పొడ్చన్‌పల్లికి చెందిన ఎస్టీ కులానికి చెందిన వ్యక్తిగా బాధితుడు చెప్యాల స్వామి (చెప్యాల స్వరూప మరిది) ఈ విషయాన్ని గుర్తించి రెండు సార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలోని ఫిర్యాదు మేరకు ప్రజావాణి సూపరింటెండెంట్ సంబంధిత కార్యాలయమైన డీడబ్ల్యూవో ఆఫీస్‌కు ఆ పిటిషన్‌ను బదిలీ చేశారు. ఇదంతా నెల రోజులుగా జరుగుతోంది. ఫిర్యాదుదారు స్వామి సీడీపీవో కార్యాలయానికి వెళ్లగా డబ్ల్యూవో ఆఫీస్‌కు వెళ్లమని, అక్కడికి వెళ్లగా కులం సర్టిఫికెట్ జారీ చేసిందని తహశీల్దార్ అని, అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేయమని మూడు కార్యాలయాల అధికారులు స్వామిని తిప్పుకున్నారు. ఈ విషయం ప్రభాతవార్తకు తెలియజేయగా బాధితుని పక్షాన ఆయా కార్యాలయాలకు వెళ్లి విచారించగా ఆ కులం సర్టిఫికెట్ నకిలీదని తేలింది. ఇది తెలిసిన వెంటనే అధికారులు ఆదరబాదరగా వారిపై తప్పు ఉంచుకోకుండా చెప్యాల మౌనికతో 20 రూపాలయల బాండ్ పేపరుపై ఒక అఫిడవిట్‌లో తప్పంతా చెప్యాల మౌనికదేగా చూపిస్తూ తహశీల్దార్, సీడీపీవో అధికారి, డీడబ్ల్యూవో సీనియర్ అసిస్టెంట్, సీడీపీవో సీనియర్ అసిస్టెంట్‌లు తమకేమి తెలియనట్లు









సమగ్ర శిశు అభివృద్ధి సేవా కార్యాలయం (ఇన్‌సెటలో) అంగన్వాడీ కేంద్రం

చెప్యాల మౌనిక తమకు తెలియకుండానే ఎస్సీ కులం సర్టిఫికేట్ కులం సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినట్లు, ఆ సంగతి తనే తెలుసుకొని ఎస్సీ కులం సర్టిఫికేట్‌ను వాపసు తీసుకొని మరల ఎస్టీ కులం సర్టిఫికెట్‌ను తీసుకున్నట్లు అఫిడవిట్‌లో పొందుపరిచి మౌనికతో సంతకం తీసుకొని అధికారులందరూ తప్పించుకున్నారు. ఈ విషయమై ప్రభుత్వ వార్త అంగన్వాడీ కేంద్రం టీచర్ మంజులను సంప్రదించడానికి ప్రయత్నం చేస్తే అందుబాటులో లేరు. సీడీపీవో సీనియర్ అసిస్టెంట్ ఈ విషయంపై తనకేమి సంబంధం లేదని, ఉద్యోగం ఇచ్చింది కలెక్టరే అని కలెక్టర్‌పై తోసేశారు. డీడబ్ల్యూవో సీనియర్ అసిస్టెంట్‌ను వివరణ కోరగా సీడీపీవో ఆఫీస్ నుంచి వచ్చిన పిటిషన్లను పై అధికారులకు అందించడమే తప్ప తమకేమి తెలియదన్నారు. డీడబ్ల్యూవో పీడీ అందుబాటులో లేరు. తహశీల్దార్‌ను వివరణ కోరగా ప్రస్తుత తహశీల్దార్ తన హయాంలో సర్టిఫికెట్ మంజూరు చేయలేదని, గతంలో ఉన్న తహశీల్దార్ సర్టిఫికేట్‌ను ఇచ్చారని అధికారులందరూ పొంతన లేని సమాధానాలతో ఎవరికి వారు తప్పించుకున్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగాలని నూతనంగా విచ్చేసిన కలెక్టర్‌ను న్యాయం కోసం కోరనున్నట్లు బాధితులు తెలిపారు.



మెటల్‌కుంటలో జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్‌లతో కలిసి పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## మెటల్‌కుంటలో పాఠశాల ప్రారంభం

**హాజరైన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, కలెక్టర్**

**- 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో మన బడి మన ఊరు కార్యక్రమంలో భాగంగా సర్వాంగ సుందరంగా, అన్ని హంగులతో నిర్మించిన పాఠశాలను జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు జిల్లా పరిషత్ చైర్మన్ మంజశ్రీ జైపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్‌లతో కలిసి ప్రారంభించారు. పాఠశాలలో 12 రకాల అధునాతన సౌకర్యాలతో (డిజిటల్ తరగతుల నిర్వాహణకు సామాగ్రి, తాగునీటి సౌకర్యాం, ప్రహారీ గోడ, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు తదితర) సౌకర్యాలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించిన సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన అందించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తగు ఏర్పాట్లు చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో 10 తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తెచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో, ఇష్టపడి చదువుకు కుని ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, డిఇఓ రాజేశ్వర్, సీఈఓ ఎల్లయ్య, ఎంఇఓ మారుతి రాథోడ్, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడితో
# పాఠశాలకు సకల సౌకర్యాలు

**గ్రామాల్లో పాఠశాలలను ప్రారంభించిన కలెక్టర్**

**కొండపాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరచడంతో కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మండల పరిధిలోని దుదెడ్డ, కుకునూర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో వంద కోట్లతో పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని జిల్లాలోని అని ్న పాఠశాలలకు విడతల వారీగా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు కనీస వసతులు కల్పించి కార్పోరేట్‌కు ధీటుగా తయారు చేయడం జరుగుతుం దన్నారు. పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలన్నారు. ప్రభుత్వం చేపట్టి న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దుద్దెడలో రూమ్ టూ రీడ్ సంస్థ ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు అరెపల్లి





మన ఊరు మన బడి పాఠశాలను ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

మహాదేవ్, పొల్కంపల్లి జయం తినరేందర్, ర్యాగల సుగుణదుర్గయ్య, దేవి రవీందర్, కోల సద్గుణ రవీందర్, శ్రీనివా స్‌రెడ్డి, అమరేందర్, అంజనేయులు, బాలగౌడ్, దుర్గయ్య, పొల్కంపల్లి నరేందర్, నూనె కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న క్రికెట్ టోర్నీ నిర్వాహకులు

## సిఎం కెసిఆర్ క్రికెట్ టోర్నీకి పకడ్బంధీగా ఏర్పాట్లు

**368 జట్లు, 5600 మంది క్రీడాకారులతో సమరర్**

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో ప్రతి యేటా సిఎం కెసిఆర్ జన్మదినం సందర్బంగా నిర్వహించే క్రికెట్ టోర్నీ ఈ యేడాది అట్టహాసంగా నిర్వహించడానికి పకడ్బంధీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని టోర్నీ నిర్వహకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్టేడియంలో వారు బుధవారం విలేకరులతో మాట్లాడారు. మంత్రి హరీష్‌రావు గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా నైపుణ్యం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి యేటా సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందన్నారు. గత రెండు యేండ్లుగా అద్బుతంగా టోర్నీ నిర్వహించామని సినీ నటులు, అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారులు, ఎంతో మంది ప్రముఖులు వచ్చారని తెలిపారు. అదే స్పూర్తితో ఈ యేడు కూడా కెసిఆర్ ట్రోఫిని సీజన్-3గా నిర్వహిస్తున్నామన్నారు. టోర్నీలో పాల్గొనే అసక్తి గల క్రీడాకారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. 368 జట్లు 5600 మంది క్రీడాకారులు టోర్నీలో పాల్గొంటారని వారు వివరించారు. 368 జట్లకు ఈనెల 5న సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు. డ్రాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి జట్టు పాల్గొనాలన్నారు. సమావేశంలో క్రికెట్ క్రీడాకారుడు విజయ్(బజ్జి) తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**వర్గల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):**

గ్రామీణ విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండలంలోని గుంటిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌లు వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని భావించిన సిఎం కెసిఆర్ గ్రామీణ విద్యకు పెద్దపీట వేస్తూ అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో దశలవారీగా ప్రభుత్వ బడులను 12 రకాల వసతులతో ఆధునీకరిస్తుండగా, విద్యార్థులు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా గ్రామీణ బడులలో ఖాళీ పోస్టుల భర్తీ చర్యలు తీసుకోవడంతో పాటు వర్గల్, గుంటిపల్లి, మజీద్‌పల్లి, తునికిఖాల్సా తదితర పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నూతన పాఠశాలల నిర్మాణం, పాఠశాలలకు మరమ్మతులు, కాంపౌండ్‌వాల్ నిర్మాణం, తాగునీటి వసతులు, మరుగుదొడ్ల ఏర్పాటు, కిచెన్ షెడ్ల నిర్మాణం తదితర వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, పూస హనుమంతు, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, జెడ్‌పిటిసి బాలు



వర్గల్‌లో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

యాదవ్, ఎంపిపి అధ్యక్షులు జాలిగామ లతా రమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, నాచగిరి ఆలయ డైరెక్టర్ పడిగె రాజు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, బిసిసెల్ అధ్యక్షుడు మురళిగౌడ్, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, ఎంఈఓ సునీత, వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ మామిండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పేదలకు శాపం.. సంపన్నులకు వరం

**సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు శాపం.. సంపన్నులకు వరంలా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆరోపించారు. బుధవారం అయన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2020-24 ఆర్థిక సంత్స వరానికి సంబంధించి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలో అసమానతలు పెంచేలా ఉందని ఇది పూర్తిగా పేదల వ్యతిరేక బడ్జెట్ అన్నారు. ప్రతి రంగంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా ఈ ఆర్థిక బడ్జెట్ ఉంటుందని ఊహిస్తే గతంలో కంటే దారుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టారి పేద వారిని మరింత పేద వాళ్లుగా మార్చి సంపన్నులను మరింత అభివృద్ధి చేసేలాగా బడ్జెట్ ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కోసం రెండు యేండ్ల క్రితం రూ. 98,000 వేల కోట్లు కేటాయిస్తే గత సంవ త్సరం రూ.90 వేల కోట్లు పెట్టి ఈ సంవత్సరం కేవలం రూ. 60,000 వేల కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. మైనార్టీలకు ఇచ్చే రాయితీలు గత సంవత్సరం రూ.1800 కోట్లు ఉంటే ఈ యేడు కేవలం రూ.600 కోట్లు మాత్రమే కేటాయించ డం దారుణమన్నారు. అన్ని వర్గాల వ్యతిరేక బడ్జెట్ అని పేదల వ్యతిరేక బడ్జెట్ అధాని, అంబానీ లాంటి వారికి అనుకూలా బడ్జెట్ అని అవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీల ఊసే లేదని ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు, గిరిజన యూని వర్సిటీ తదితర అంశాలపై అసలు మాట్లాడకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ సామాన్యులకు శాపం అని అశాజనకంగా లేని బడ్జెట్‌ను భారత కమ్యూనిస్ట్ పార్టీగా వ్యతిరే కిస్తున్నామన్నారు.

# రేపటి నుంచి ఉర్సే షరీఫ్ జాతర

**-ఆదివారం మేలైన పశువుల ఎంపిక**
**-వారం రోజుల దర్గా వద్ద భక్తుల సందడి**
**-మంగళవారం అంతరాష్ట్ర కుస్తీ పోటీలు**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** శతాబ్ద కాలం నుంచి ప్రతి సంవత్సరం మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామ శివారులోని కొండగట్టుపై ఉర్సే షరీఫ్ హజ్రత్ పీర్‌గైబ్ సాహెబ్ ఖిల్లా దర్గా ఉత్సవాలు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 3వ తారీఖ నుచం ఇ10వ తేదీ వరకు దర్గా పరిసరాల్లో జాతర ఉత్సవాలు (కూరగాయల, పశువుల, సంత, కుస్తీ పోటీలు, దర్గాకు పూజలు) నిర్వహించేందుకు దర్గా ఉత్సవ కమిటి తగు ఏర్పాట్లు చేసింది. వారం రోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాల్లో వందల సంఖ్యల వ్యాపార, మిఠాయి, టీకొట్లులు, చిన్నారుల ఆడుకునే వస్తువులు ఏర్పాటు చేస్తారు. ఉత్సవాలకు జిల్లాలోని ఆయా ప్రాంతాలతో పాటు హైద్రాబాద్, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలి వచ్చి దర్గాను దర్శించుకోనున్నారు. జాతరను పురస్కరించుకుని ఆదివారం కొనసాగే పశువుల సంతకు వేలాదిగా వచ్చిన పశువుల్లో మేలైన పశువులను ఎంపిక చేసి న్యాల్కల్ గ్రామానికి చెందిన హోతి బస్వరాజ్ (రాష్ట్ర మంత్రు లు, గవర్నర్‌లతో సన్మానం అందుకున్న శిల్పకళాకారుడు) రైతులను ప్రోత్సాహించే కార్యక్రమాల్లో భాగంగా తన తల్లి దండ్రుల జ్ఞాపకార్థం దశాబ్ద కాలానికి పైగా సన్మానించడం, బహుమతులు అందచేయడం చేస్తూ వస్తున్నారు.



న్యాల్‌కల్ ఉర్సే షరీఫ్ దర్గా దృశ్యం

**జాతర కార్యక్రమాలు**

ఈ నెల 3వ తేదీన న్యాల్‌కల్ నుంచి దర్గా వరకు సర్కారి గంధం ఊరేగింపు, 4న కూరగాతయ సంత, ఆయా మండలాల నుంచి గంధం ఊరేగింపు, 5న పశువుల సంత, హద్నూర్ నుంచి గంధం ఊరేగింపు, 7న ఉదయం 9 గంటల నుంచి అంతర్‌రాష్ట్ర కుస్తీపోటీలు (కుస్తీ విజేతలకు వెండి ఆభరాణాల బహుకరణ (30 తులాల వరకు), నగదు బహుమతులు), 8న కూరగాయల సంత, 9న ఖవ్వాలి, 10న భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాతర నిర్వాహక కమిటి అధ్యక్షులు యండి యూనిస్ ఖాన్, కమిటి బాధ్యులు మక్బూద్ అలీ, నూర్‌అలీ షా, గొల్ల నర్సింలు, అబ్దుల్ వాహబ్, సయ్యద్ హైమద్‌లు పేర్కొన్నారు.


నర్సాపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్**

**నర్సాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఈ నెల 5న జరుగనున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం నర్సాపూర్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరానికి సరిపడా నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 3,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయకపోవడంవల్ల పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఫీజులు కట కుంటే హాల్ టిక్కెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ బడ్జెట్‌లో విద్యారాంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్, శ్రీకాంత్, డివిజన్ నాయకులు ఆకాష్, లక్ష్మి ప్రసాద్, మహేశ్, శ్రీకాంత్, సిద్ధు, ప్రకాష్, శివారెడ్డి, కిరణ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు శిబిరం ప్రారంభం


కంటి అద్దాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**మెదక్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని 12వ వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశానికే తలమానికం అని అన్నారు. నిరుపేదలు కంటి సమస్యలతో బాధ పడొద్దని సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, కంటి అద్దాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్‌కె. శ్రీనివాస్, డాక్టర్ శివ్వ మణికంఠ, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### డిసిసిబి ఆధ్వర్యంలో కళా ప్రదర్శన

**కొల్చారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కొంగోడ్ గ్రామంలో బుధవారం డీసీసీబీ, పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ సౌభాగ్య, పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులు సకాలంలో పంట రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కళా ప్రదర్శనను రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీఈవో సాయిరెడ్డి, సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డైరెక్టర్లు పండరి, లక్ష్మీనర్సమ్మ, శేషగారి, అంబరీష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంజీవులు, శ్రీనివాస్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రణ్‌దేవ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు జాతీయస్థాయి క్రీడాపోటీల్లో రాణించాలి


శిక్షణా శిబిరంలో పాల్గొన్న సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఈ నెల 5 నుండి 9 వరకు ఒరిస్సాలోని పూరిలో జరిగే 44 వ జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించాలని తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శోబన్‌బాబు అన్నారు. జనవరి 25 నుండి నేటి వరకు నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల సాఫ్ట్‌బాల్‌బాలుర అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పురుషుల జట్టు శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కొడిప్యాక నారాయణగుప్త అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నారాయణగుప్త మాట్లాడుతూ ఈశిక్షణ శిబిరంలో కోచ్ చెప్పిన మెళుకువలను సరిగ్గా అవగాహన చేసుకొని జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. స్థానిక గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతోకలిసి కట్టుగా రాణించి జట్టను విజయ పథంలో నడిపించి విజయం సాధించాలన్నారు. ఈ సమావేశంలోసాఫ్ట్‌బాల్ జాతీయ శిక్షకులు కె.కృష్ణ, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌శర్మ, గిరిజన గురుకుల ప్రాంతీయక్రీడా అధికారి సుజాత , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన మున్సినల్ కమిషనర్


జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసిన నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్

**నర్సాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మెదక్‌జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను బుదవారం నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ మర్యాధపూర్వకంగా కలిశారు ఈసందర్బంగా ఆయన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు పుష్ప గుచ్చాలను అందజేసి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ సమయంలో నూతన జిల్లా కలెక్టర్ ను వారిలో మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తో పాటు మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ తదితరులున్నారు.

### బాల్య వివాహాలపై అవగాహన అవసరం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** బాల్య వివాహలు చట్ట విరుద్దమని, ఒకవేళా అలాచేస్తే చర్యలు తప్పవని మహిళాశక్తి కేంద్రం జిల్లా అధికారి సంతోష అన్నారు. బుధవారం జంగరాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహలపై అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థులను చదివించాలని, ఉన్నత శిఖరాలకు చేరేలా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహం చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తును అందకారం చేయవద్దని అన్నారు. సమాజంలో ఎదుర్కోంటున్న సమస్యలపై వివరించి, వాటిని ఎలా పరిష్కరించుకోవాలో వారికి సూచించారు. ఆడపిల్లలతో మర్యాదపూర్వకంగా మెలగాలని, పెద్దలను, ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. సర్పంచి,జ్యోతి ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రీశైల, ఉపాధ్యాయులు రమేష్, మాదవి, నర్సింలు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలి

**నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**మెదక్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని బోధన అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని మొదటగా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, సర్పంచి పెద్దపులి రవి, మండల విద్యాధికారి బుచ్చానాయక్, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డిలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి తీసుకొని ప్రజా సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కెసిఆర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నారని చెప్పారు. శివ్వంపేట మండలం మరింత అభివృద్ధి కావాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడమేగాక పాఠ్య పుస్తకాలు, దుస్తులు, భోజన వసతి కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను గౌరవిస్తే నేటి విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. పిల్లుట్ల ప్రభుత్వ పాఠశాల ఆదర్శ పాఠశాలగా నిలవడం గొప్ప విషయమని సర్పంచి పెద్దపులి రవిని ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు సునీతా లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, విద్యా కమిటీ చైర్మన్ జింక వెంకటేష్, సర్పంచులు పెద్దపులి రవి, చెన్నానాయక్, బాలమణి నరేందర్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, నాయకులు బండారి గంగాధర్, చింత స్వామి, సిల్వేరి వీరేశం, పిల్లుట్ల నర్సింహారెడ్డి, బానోత్ రవి నాయక్, బొగ్గుల యాదగిరి, బుర్ర ఆంజనేయులు గౌడ్, పూల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

# హాఫ్ మారథాన్‌లో యువతి యువకులు పాల్గొనాలి

**ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**

ఈ నెల 12న హుస్నాబాద్‌లో నిర్వహించనున్న హాఫ్ మారథాన్‌లో ఆసక్తిగల యువతీ యువకులు పాల్గొని విజయవంతంచేయాలని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో హాఫ్ మారథాన్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ ఈనెల12న పట్టణంలోని అక్కన్నపేటలో 5కె,10కె,21కె మూడవ ఎడిషన్ రన్నింగ్ పోటీ ప్రారంభమౌతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు హెచ్‌టిటిపి://హెచ్‌యుఎస్ఎన్ఎబిఎడిఆర్‌యుఎన్.ఐక్యూ301.సిఓఎమ్ లింక్‌తో ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకునేందుకు ఈనెల 5వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం 5కె 50/రూ, 10కె 100రూ, 21కె 200 రూపాయలు యూపిఐ కోడ్ ద్వార చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్బంగా నిర్వహించే 21కె రన్ పోటీల్లో ప్రతిభ చూపే మొదటి ముగ్గురు విజేతలకు 25వేలు,15వేలు,10వేల చొప్పున, 10కె విజేతలకు 10వేలు.7వేలు.5వేల చొప్పున,5కె విజేతలకు 7500,5000,2500 చొప్పు నగదు బహుమతిగా అందిచడం జరుగుతుందన్నారు. రన్‌లో పాల్గొనే ప్రతీఒక్కరికి టీషర్ట్స్, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎసిపి వాసాల సతీష్,సీఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ సజ్జనపు శ్రీధర్,అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్,హుస్నాబాద్ మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న,రన్నర్స్ అసోసియోష్ అధ్యక్షుడు రమేష్,ఉపాధ్యక్షుడు బొడుమల్ల సంపత్,కార్యదర్శి మహేందర్,ఫిజికల్ డైరెక్టర్ వెంకట్‌నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.


నర్సన్నపేటలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నేతలు

### రెడ్డి సంఘం ఆత్మీయ సభ గోడపత్రిక ఆవిష్కరణ

**మర్కుక్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):** ఈనెల 5వ తేదీన గజ్వేల్‌లో తలపెట్టిన రెడ్డి ఆత్మీయసభ గోడపత్రికను మండల పరిధిలోని నర్సన్నపేటలో రెడ్డి జాగృతి అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రెడ్డి కులస్తులు అందరూ ఈనెల 5న నిర్వహించే రెడ్డి ఆత్మీయ సభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసిన పిఆర్‌టియు నేతలు


డాక్టర్ సాయికిరణ్‌కు డైరీ అందజేస్తున్న పిఆర్‌టియు నేతలు

**గజ్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):** జిల్లా ఆసుపత్రి గజ్వేల్ సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్‌ను పిఆర్‌టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ, గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పిఆర్‌టియు నూతన సంవత్సర డైరీని అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సాయికిరణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు జిల్లాలోఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల మెడికల్ బిల్లులు త్వరగా మంజూరయ్యేలా చూడాలని కోరినట్లు పేర్కొన్నారు.

### సతీష్ అన్న సంఘం మహిళ కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని మాలపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే సతీష్ అన్న సంఘం మహిళ కమిటిని ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షుడు మార్క అనిల్‌గౌడ్ తెలిపారు.గ్రామ అధ్యక్షురాలిగా మేడి పద్మ,ఉపాధ్యక్షురాలిగా వెన్న అంజవ్వ,కన్వీనర్‌గా పిట్టల మనోజ,కో కన్వీనర్‌గా బత్తుల సులోచన, కార్యదర్శిగా భూలక్ష్మి,సహాయ కార్యదర్శిగా బత్తుల రేణుక, వెన్న శారద, రేణుకలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల మల్లయ్య, ఉపసర్పంచ్ వెన్న వెంకటరాజ్యం, సంఘం నాయకులు శ్రీకాంత్, సదానందం, సురేందర్, రాజు, శ్రీనివాస్, రవితేజ, సారయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గం



మాట్లాడుతున్న కృష్ణ

### పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర బడ్జెట్

**-సిపిఐ గజ్వేల్ నియోజకవర్గ కో-కన్వీనర్ కృష్ణ**

**గజ్వేల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి బడ్జెట్‌లో పేదలకు మొండిచేయి చూపిస్తుందని, కరోనా కష్టకాలంలో అనేకమంది వలసకార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో కేంద్రంకు ఇంకా కనిపించడంలేదని సిపిఐ గజ్వేల్ నియోజకవర్గ కో-కన్వీనర్ శివలింగ కృష్ణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను అంకెల్లో లక్షల కోట్లుగా వేల కోట్లుగా చూపిస్తున్నా ఈ దేశంలో ప్రజల జీవన విధానం మారలేదన్నారు. కరోనా కష్టకాలంలో సుమారు 20 కోట్ల వలస కార్మికులు కనీస సౌకర్యాలు లేక జీవనం కోసం వివిధ రాష్ట్రాలకు వలస వెళ్ళి అనేక రకాల ఇబ్బందులు పడుతూ సొంత గూటికి చేరుకున్న పరిస్థితులు ఈ ప్రభుత్వానికి కనిపించలేదా అని ప్రశ్నించారు. నిరుపేదలకు ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరు చేయాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులను అందించాలని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రధానమంత్రి మోడి ఏమి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గజ్వేల్ నియోజకవర్గ కోశాధికారి చిక్కుడు రాజు, నాయకులు రామగల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యను అందించేందుకే 'మన ఊరు మన బడి'

**-జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్**

**ములుగు, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టారని జెడ్‌పిటిసి జయమ్మఅర్జున్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ములుగు మండలం కొక్కొండ గ్రామంలో మన ఊరు మన బడి పథకం కింద అభివృద్ధి పరిచిన పాఠశాలను సర్పంచ్ బంగ్లా గణేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర గౌడ సంఘం నాయకుడు అంజన్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మంచి విద్యను అందించాలనే సంకల్పంతో మన ఊరు మన బడి పథకాన్ని ప్రారంభించారని, ఈ పథకం ద్వారా పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సారథ్యంలో జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి గొప్ప సంకల్పంతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


కొక్కొండలో పాఠశాలను ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే 'మన ఊరు -మన బడి'

**మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మనఊరు-మనబడి కార్యక్రమాన్ని అమలుచేస్తుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి గజగట్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడిలో భాగంగా చేపట్టిన పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మన ఊరు-మన బడిలో గజగట్లపల్లి, ధర్మారం, రాజీపేట పాఠశాలలో పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా గజగట్లపల్లిలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులోకి వచ్చి మరింత బలోపేతం అవుతాయని అన్నారు. దీంతో మెరుగైన విద్యా బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటి పడాలి అన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన చదువులు అందించడానికి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలనే పాఠశాలలు అభివృద్ధికి నోచుకోలేదని, భారస ప్రభుత్వ హయాంలోనే అనేక గురుకుల, ఆదర్శ పాఠశాలలను ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత విద్యార్థు లకు విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చేతులు, గిన్నెలను శుద్దిచేసుకోవడానికి కులాయిలను, సోచలయాలను, నిటిని నిలువ ఉంచడానికి అండర్‌గ్రౌండ్ నీటి ట్యాంకును సైతం నిర్మించినట్లు ఆమె వివరించారు. తల్లితండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

అనంతరం విద్యార్థులతో కలిసి నృత్యంచేసి, వారితో కలిసి భోజనం చేశారు. కార్య క్రమంలో జిల్లా విద్యాదికారి రమేష్, డీఈ పాండు రంగారావు, ఏఈ విజయ్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు మాధవి, సర్పంచి మీనా, ఎస్ఎంసీ చైర్మన్ సంతోష్, భారాస పార్టీ మండల అధ్యక్షుడు రాజు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


గజగట్లపల్లిలో మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

### అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం ప్రారంభం

**కొల్చారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం నుండి అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం ప్రారంభమైంది. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలకు స్థానిక సర్పంచి దమ్మన్నగారి వీరారెడ్డి, ఎంపీపీ మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాజులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు అక్షయ పాత్ర కోఆర్డినేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

### పేదింటి వివాహాలకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**మెదక్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవారత్న అవార్డుగ్రహీత, టీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి సంతోషగంగాధర్ బుధవారం రెండు పేద వధువుల వివాహాలకు హాజరై పుస్తెలు, మెట్టెలు బహూకరించి వధూవరులను ఆశీర్వదించారు. హత్నూర మండలం మంగపురం గ్రామానికి చెందిన కొండని రేణుక నర్సింలు దంపతుల కూతురు సంగీత వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. అదేవిధంగా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగళపర్తి భిక్షపతి పోచమ్మ దంపతుల కూతురు స్రవంతి వివాహానికి హాజరై పుస్తెలు, మెట్టెలు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా బండారి సంతోష గంగాధర్ మాట్లాడుతూ పేద వధువుల వివాహాలకు హాజరై పుస్తెలు, మెట్టెలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి మధు, పిల్లి సతీష్, గొల్ల శ్రీశైలం, కుమ్మరి నాగరాజు, సంద్ర సతీష్, గులెంగారి రవీందర్, గొల్ల పర్వతాలు, పెద్దపులి మహేష్, పెద్దపులి చింటూ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర బడ్జెట్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఊరట

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** భారత దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం లోక్‌సభలో 5వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు కొంత మేరకు ఊరట అని చెప్పవచ్చని పభుత్వ ఉపాధ్యాయులు ఎల్. మల్లారెడ్డి. అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.7 లక్షలకు పెంచడం, ఉద్యోగుల స్లాబ్‌లను 6 నుండి 5కు తగ్గించడం, కొత్త పన్ను విధానంలో మార్పుల తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్వావలంబన భారత్‌ను, 2014లో ప్రారంభించిన మేకిన్ ఇండియా కార్యక్రమం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఆర్థిక మంత్రి ప్రకటించడం మంచి పరిణామమని అన్నారు.

### తక్కువ వడ్డీకే రుణ సదుపాయం



బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ సంస్థ అయిన డీసీసీబి బ్యాంకులో తక్కువ వడ్డీకే వివిధ రకాల రుణ సదుపాయం అందిస్తుందని మేనేజర్ ఎల్లయ్య తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలో నాబార్డ్ సౌజన్యంతో బ్యాంకు లావాదేవీలు,రుణాలపై ప్రజలకు కళాకారులు ఆట,పాటల రూపంలో అవగాహన కల్పించారు. డీసీసిబిలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీని అందిస్తుందని, సూక్ష్మ, దీర్ఘకాలిక రుణాలనూ అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లయ్య సూచించారు. నేటి సమాజంలో గూగూల్ పే, ఫోన్ పే వంటి లావాదేవీలను ఎక్కువగా వాడుతున్నారని, వాటిని ఎలా వినియోగించుకోవాలో రైతులకు వివరించారు. అలాగే ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద సంవత్సరానికి వార్షిక ప్రీమియం రూ.436 చెల్లించినట్లైతే రెండు లక్షల జీవిత భీమా పోందవచ్చని, సురక్ష బీమా యోజన పథకం కింద సంవత్సరానికి వార్షిక ప్రీమియం రూ.20 చెల్లిస్తే రెండు లక్షల ప్రమాద బీమా పోందవచ్చని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాదవి, సహకార సంఘం చైర్మన్లు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచి కుమార్‌గౌడ్, ఎఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, సీఈవోలు బాలక్రిష్ణ, పాషా,రమేష్, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

### కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం


నూతన కార్యవర్గసభ్యులకు నియామకపత్రం అందిస్తున్న పోగుల రాజు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి పదవులను పార్టీ ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. ఆయన మాట్లాడుతూ పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఇస్తామని, ఎక్కడా ఏ పదవి వచ్చినా ఆ పదవికి వన్నె తిసుకోచ్చే విధంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యక్షులుగా బుర్కదాస్, రాజుయాదవ్, కోశాధికారిగా రామ్ నరేష్, కార్యవర్గ సభ్యులుగా పరశురాం కుమార్‌లను ఎంపీక చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, అశోక్, నరెందర్‌రెడ్డి, మధు, భూపాల్ పాల్గొన్నారు.

### అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం


కంటి వెలుగును పరిశీలిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** అంధత్వరహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని భారాస పార్టీ మండల అధ్యక్షుడు రాజు అన్నారు. బుధవారం రుద్రారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ కంటి సమస్య ఉన్నా వైద్యానికి రూపాయి ఖర్చు లేకుండా చేయడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు.ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలతో పాటు, మందులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి అనురాధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధి చందంపేట గ్రామానికి చెందిన ఎల్లమ్మ రెండు రోజుల క్రితం సిద్దిరాంలు చేతిలో హత్యకు గురైన విషయం విదితమే. గంగపుత్ర సంఘం సభ్యులు రూ.5 వేల ఆర్థికసహాయాన్ని బాదిత కుటుంబానికి బుధవారం అందించారు.

### మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**హుస్నాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన బామండ్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్ సంఘం నాయకులతో బుధవారం బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు.అనంతరం వారి మృతికి గల కారణం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్ర రవిందర్‌రెడ్డి,దుబాయ్ సీను,వెంటకస్వామి,శంకర్,కనకయ్య,సమ్మయ్య, రాజయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

**ఉస్మానియాలో క్షతగాత్రుడికి చికిత్సలు**

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలకు గురై హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స అందుకుంటున్న సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రాంతంలో చోటు చేసుకుంది. హన్‌మాన్ నగర్ సర్పంచ్ నేనావత్ మోహన్ సింగ్ కథనం ప్రకారం... జనవరి 29న రాత్రి 9.30 గంటల ప్రాంతంలో సంగారెడ్డి-నర్సాపూర్ రోడ్డులో గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని (30 నుంచి 35 సంవత్సరాల వయసు) బలంగా ఢీకొంది. క్షతగాత్రుడని సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్సలు అందించిన మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్షతగాత్రుడిని గుర్తిస్తే 871265786, 8712656719లకు సమాచారం అందించాలని సూచించారు.

## ఝరాసంగంలో పాత పంటల జాతర



ఝరాసంగం చేరుకున్న పాత పంటల జాతర

**ఝరాసంగం, ఫిబ్రరి 1, ప్రభాతవార్త:** డక్కన్ డెవలప్‌మెంట్ వారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న 23వ పాత పంటల జాతర బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంకు చేరుకుంది. అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లపై పాత పంటలను ప్రదర్శిస్తూ మహిళా సంఘాల బాధ్యులు, రైతులు కోలాటం ఆడుతూ, పాత పాటలను ఆలపిస్తూ ఝరాసంగం చేరుకోగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, ఎంపిటిసి శ్రీమతి మాలిపాటిల్ రజిని ప్రియ, శంకర్‌పాటిల్, గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ ఎంపిపి అధ్యక్షులు హనుమంత్‌రావు పాటిల్, ఏఓ వెంకటేశంలు హాజరు కాగా డిడిఎస్ కో-ఆర్డినవదేటర్ ఎస్ నర్సింలు అతిథులను పరిచయం చేయగా అధికారులు, అతిథులు, జాతర నిర్వాహకులు పాత పంటల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన త్రిష దామోదర్



ఆస్పత్రిలో క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న త్రిష దామోదర్

**పుల్కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స అందుకుంటున్న వ్యక్తిని త్రిష దామోదర్ బుధవారం ఆస్పత్రిలో పరామర్శించారు. మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య కుమారుడు అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న త్రిష దామోదర్ ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రుడిని పరామర్శించి కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రి డాక్టర్లకు సూచించారు.

## టిఎస్పీఎస్ సభ్యురాలికి మాతృవియోగం

**-నివాళులు అర్పించిన చైర్మన్ జనార్ధన్‌రెడ్డి**



విట్టలాబాయి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** టిఎస్పీఎస్ సభ్యురాలు సుమిత్ర ఆనంద్‌కు మాతృవియోగం కలిగింది. మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన సమిత్ర ఆనంద్ తల్లి విట్టలాబాయి (86) బుధవారం అనంత లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న టిఎప్పిఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి ఆరేపల్లికి చేరుకుని విట్టలాబాయి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. సాయంత్రం గ్రామంలో విట్టలాబాయికి బంధువులు, సన్నిహితులు, టిఎస్పీఎస్పీ సభ్యులు ఆర్ సత్యనారాయణ, నాయకులు కన్నీడి వీడ్కోలు పలికారు.

## దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



దేవాలయ నిర్మాణం కోసం భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**గుమ్మడిదల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాయల నిర్మాణాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించి తలపెట్టిన శ్రీశ్రీశ్రీ పెద్దమతల్లి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం దేవాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్దన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, సర్పంచ్ శ్యామల వాసవి దామోదర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క వెంకటేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**వోక్స్‌వేగన్ ఇండియా ప్రారంభం**

ఫోక్స్‌వ్యగన్ ప్యాసెంజర్‌కార్స్ ఇండియా, దక్కన్ ప్రాంతంలో తమ కార్యకలాపాలను మరింత విస్తరిస్తూ నూతన సేల్స్, సర్వీస్ టప్పాయింటున్న విజయవాడలో ప్రారంభించింది. శ్రీరాజేష్ పాములపర్తి నేతృత్వంలోని ఈ నూతన సేల్స్ అండ్ సర్వీ స్టప్పాయింట్ ఎనికేపాడు వద్ద ఎన్హెచ్5 రోడ్లో ఉంది.

# కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ఎమ్మెల్యేలు చంటిక్రాంతికిరణ్, గూడెం మహిపాల్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



పాఠశాలలో చేపట్టిన పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యాభోధన ఉంటుందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. బుధవారం నాడు మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం కాయిదంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి పథకం కింద పాఠశాలల అభివృద్ధికోసం కోట్లాదిరూపాయలు మంజూరు చేస్తూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృసి చేస్తుందన్నారు. మన ఊరు-మన బడి ఎంపికైన పాఠశాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు మంచి వాతావరణాన్ని కల్పించేలా మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను చేర్పించినట్లయితే మంచి విద్యాభోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ప్రతి సౌకర్యం విద్యార్థులకు చేందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మన ఊరు-మన బడిలో కాయిదంపల్లిపాఠశాలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరిచిన కాయిదంపల్లి సర్పంచ్ బేతయ్యను ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సన్మానించారు. ఇలాంటి సర్పం చ్ గ్రామానికి ఉండడం ఎంతో గర్వకారణమని అన్నారు. అల్లాదుర్గం ఎంపిపి అనిల్‌కుమార్‌రెడ్డి, టెలికమ్ అడ్వయిజర్ డి కాశినాథ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింలు, అల్లాదుర్గం మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, రాష్ట్ర నాయకులు మాసన్‌పల్లి నారాయణ, అల్లాదుర్గం నడిమితండా, గొల్లకుండ గిరిజన తండాల సర్పంచ్‌లు రంజీత్ నాయక్, సోని రాథోడ్, తాహసిల్దార్ తులసీరామ్, ఎంపిడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎపిఓ సయ్యద్, ప్రధానోపాధ్యాయులు రంజా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధనుంజయ, జనార్ధన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఊరు-మన బడితో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి పథకం విద్యారంగంలో విప్లవత్మాక మార్పులకు శ్రీకారం చుడుతోందని పటాన్‌చెరు శాసనభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి పథకం ద్వారా 51 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పునర్నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో తిరుగుతూ చేపట్టిన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. ఆధునిక వసులతో ఆకర్షనీయమైన రంగులతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉట్టిపడేలా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే గూడెం మహిపారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోకవర్గ పరిధిలోని 55 ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి పథకం ద్వారా పనులు ప్రారంభించడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం లోపు పనులు పూర్తవుతాయని తెలపారు. కార్పొరేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు ఫీజులు చెల్లించే బదులు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తన్న నాణ్యమైన విద్యను సిద్వినియోగం చేసుకోవాలనిన ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీవేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, గ్రామసర్పంచ్ బాలమణ శ్రీశైలం, ఎంపీటీసీలు, శ్రీశైలం, అంజిరెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో బన్సీలాల్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్, భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఇఓ అంజయ్య

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

**పుల్కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని గొంగ్లూర్, కేజీబీవి పాఠశాలలను మండల విద్యాధికారి డి అంజయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గొంగ్లూర్ ప్రాథమిక పాఠశాలను అన్ని హంగులతో ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉందని ఎంఇఓ అంజయ్య పేర్కొన్నారు. గొంగ్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అప్పహారం అందించేందుకు చెందిన మస్తీ మల్లేశం, ధర్జీ సాయిరాంలు తమ వంతుగా 20వేల రూపాయలను అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల బాగు కోసం సహకరించిన దాతలకు పాఠశాల ఆవరణలో సన్మానించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీ రాంచం దర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు చిత్ర గోపాల్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, జగదీశ్వరి, సీఆర్‌పి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజోల్‌లో పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రంజోల్ గ్రామంలోని పాఠశాలలో 40లక్షల 80వేల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు జిల్లా పరిషత్ చైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో నిర్లక్షాయినికి గురైన ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో రూపురేఖలు మార్చేందుకు మన ఊరు మన బడి కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్వక్షులు సయ్యద్ మోహియోద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, నాయకులు వైద్యనాథ్, బాసిత్‌న, మద్దే రామ్‌రెడ్డి, సత్యం ముదిరాజన, శంషుద్దీన్, ఇబ్రాయిల్ బాబి, మిథున్‌రాజ్, మహ్మద్ యూనిస్, దీపక్, గంజాయి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-జడ్పీ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య**



కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈఓ ఎల్లయ్య

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** జిల్లా ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సిఈఓ సిహెచ్ ఎల్లయ్య సూచించారు. బుధవారం మండలంలోని హుసెల్లి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో రోగుల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. శిబిరానికి చేరుకున్న కంటి రోగులతో ప్రత్యేంగా చర్చించారు. కండ్ల సమస్యలతో సతమతమవుతున్న జిల్లాలోని ప్రతి వ్యక్తి తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకుని కండ్లసమస్యలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, పంచా యితీ కార్యదర్శి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.



జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న టిపిసిసి నేత నరోత్తం

## మడివాళప్ప ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

**కాంగ్రెస్ నేత నరోత్తం, మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్‌రెడ్డి**

**జహీరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** పట్టణ శివారరులోని రంజోల్ గ్రామంలో బుధవారం మడివాళప్ప మాచిదేవ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు వై నరోత్తం, డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులగా హాజరై మడివాళప్ప చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రజకుల జాత రత్నం మడివాళప్ప మాచిదేవ్ అని కొనియాడారు. మడివాళప్ప మా చిదేవ్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. రజక సంఘం బాధ్యులు, రజకులు తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో..**



మడివాళ మాచిదేవ్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో రజకుల ఆరాధ్యదైవం మడివాళప్ప మాచిదేవ్ జయంతి ఉత్సవాలను బుధవారం రజక సం ఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని మడివాళప్ప మాచిదేవ్ విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున మాచిదేవ్‌కు అను కూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ప్రభాకర్, బాధ్యులు మల్లికార్జున్, జైపాల్, అంజన్న, అనీల్, నర్సింలు, పండరినాథ్, వాసు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని శ్రీ షిర్డి సాయికాలనీలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన నల్ల కనెక్షన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం జవహర్ నగర్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 9లక్షల రూపాయల అంచనా వ్యయంతో మనఊరు మనబడి పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం కృష్ణారెడ్డిపేట గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపిపి దేవానందం, జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, గ్రామ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**సంస్కృతితో ముడిపడిందే భాష : కీర్తన**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మన సంస్కృతితో భాషకు దగ్గరి అనుబంధం ఉందని, సాంస్కృతిక సహనం కూడా భాషతో ముడిపడి ఉంటుందని ఐఐటీ హైదరాబాద్‌లోని జాతీయ పోస్ట్ డాక్టరల్ ఫెలో డాక్టర్ వి కీర్తన కపిలే అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్‌స్‌లోని మనస్తత్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "పరాన్నజీవి, భాష, జ్ఞానం" అనే అంశంపై ఆమె బుధవారం అతిథ్య ఉపన్యాసం చేశారు. మనం మాట్లాడదలచుకున్నప్పుడు, ముందుగా, ఎదుటివారి మానసిక స్థితిని అర్థం చేసుకోవాలని, వారు పరధ్యానంగా ఉండకుండా చూసుకోవాలని, వారితో స్పష్టమైన సాన్నిహిత్యం కలిగి ఉండాలని ఆమె సూచించారు.



హనుమాన్ మందిరంలో జ్యోతిర్లింగ పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా జ్యోతిర్లింగ పడిపూజ

**సదాశివపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
పట్టణంలోని సాగర్‌కాలనీ నగర్ శ్రీ కాళికా హనుమాన్ మందిరంలో బస్వరాజ్ గురుస్వామి అధ్వర్యంలో 12జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమాన్ని తైలం రమేష్ దంపతులు 12లింగాలకు అభిషేకం, బిల్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ధార్మిక కార్యక్రమంలో మీనపల్లి శంకరయ్యస్వామి పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ దుర్గా భవానీ భజన మండలి సంగారెడ్డి బృందం ఆటపాటలతో భక్తులనుఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బస్వరాజ్ గురుస్వామి, పూజారి మల్లికార్జునస్వామిలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనలోనే మనశ్శాంతి లభిస్తుందని ఈ మాఘ మాసంలో శివ మాలాధారణ వేసుకుని 40రోజులు నియమ నిష్ఠలతో శివుని పూజిస్తే కష్టాలు తొలగి ఆయురారోగ్యాలతో పాటు సిరిసంపద కలుగుతుందన్నారు. మాల వేసుకున్న స్వాములందరు నియమ నిష్ఠలతో మండలం పూర్తి చేసుకొని శివపార్వతుల కృపకు పాత్రులు కావాలన్నారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికి తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. వార్డు కౌన్సిలర్ ఆకుల శివకుమార్, సన్నిధానం స్వాములు శేఖర్‌స్వామి, కొండల్‌స్వామి, సతష్‌స్వామి, బాలుస్వామి, గణేష్‌స్వామి, రాజుస్వామి, మధుస్వామి, శంకరయ్యస్వామి, సుక్కస్వామి, అశోక్‌స్వామి, చెన్‌బసప్పస్వామి, ఉమాకాంత్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బ్రూ క్రాఫ్ట్ కర్మాగారంపై చర్యలు తీసుకోవాలి

**-సిపిఐ మండల కార్యదర్శి పి.వినోద**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ మండల కార్యదర్శి వినోద

**సదాశివపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
కాలుష్య వ్యర్థ జలాలు వేదజల్లుతు మూగజీవల ప్రాణాలు బలిగొంటున్న బ్రూ క్రాఫ్ట్ కర్మాగారంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పి.వినోద డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో కూడా కర్మాగారం వల్ల అనేక పంటలకు, మూగజీవాలకు ప్రాణాన్ని పొంచి ఉంది ఈ కార్మాగారంపై చర్య తీసుకోమని గతంలో కూడా గ్రామస్తులు, ప్రజా సంఘాలు అనేక సందర్భాల్లో నిరసన వ్యక్తం చేసిన అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఫలితంగా ఈ రోజు 50గొర్రెలు మృతి చెందాయి. వాటికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. విచ్చలవిడిగా కాలుష్య వ్యర్థ జలాలు వెదజల్లుతున్న అధికారులు మాత్రం చేసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ కర్మాగారం వల్ల పంటలు కాకుండా ప్రజలకు అంతుపట్టని వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ఈ బ్లూ క్రాఫ్ట్ కర్మాగారంపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి.షఫీయోద్దిన్, రమేష్, రాధా, లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

**కురుమ సంఘం జిల్లా యువత అధ్యక్షునిగా ప్రవీణ్‌కుమార్**



ఎన్నికైన ప్రవీణ్‌కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
కురుమ సంఘం జిల్లా యువత అధ్యక్షునిగా క్యాసారం ప్రవీణ్‌కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు యెగ్గె మల్లేశం కురుమ, బండారి నారాయణకురుమలు కురుమ సంఘం సమావేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధికి తన వంతు సేవలందిస్తానని, అందరికి అందుబాటులో ఉండి నిస్వార్థ సేవలు అందిస్తానన్నారు. జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు పుష్ప నాగేష్, ఉపాధ్యక్షులు తాటిపల్లి పాండు, కురుమ సంఘం పెద్దలు కలువ గంధ మల్లయ్య, బీరయ్యయాదవ్, నాగేష్, సాయికుమార్, రాంచందర్, సత్యనారా యణ యాదవ్, శ్రీశైలం, సత్యం, పెద్దగొల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

**ఆర్థిక సహాయం అందజేత**

**గుమ్మడిదల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన షర్ఫుద్దీన్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా సమ చారాన్ని తెలుసుకున్న పటాన్‌చెరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్పందించి తన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు జంగిటి మల్లేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్ట నాగులు, పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి వెంకటేష్, రావుల మహేష్, నరసింహా గౌడ్, కుమ్మరి రాములు, మహమ్మద్ పాషా సయ్యద్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పరిశీలన

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను బుధవారం భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి పరిశీలించారు. దాదాపు 25 లక్షలతో జరుగుతున్న నిర్మాణ పనులకు దాదాపు 25 లక్షలతో జరుగుతున్న నిర్మాణ పనులకు మ్యాక్ సొసైటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇంజనీరింగ్ ఏఈ చంద్రశేఖర్, జలమండలి అధికారి జనార్ధన్, కాలనీ డైరెక్టర్లు నాగేశ్వర్ రావు, రవీందర్‌రెడ్డి, కాలనీవాసులు యాదగిరి, మత్తయ్య పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి